05ATP23_05ATP23.qxd 23-03-2026 PM 11:49 Page 1



# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - రైతన్నా మీకోసంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

ఓబుళదేవరచెరువు, మార్చి 23, ప్రభాతవార్త :

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి రైతులకు తెలియచేశారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని అల్లాపల్లి పంచాయితీలోని గౌనిపల్లి, పగడాలవారిపల్లి, బోయపల్లి, బోయపల్లి బీసి కాలనీలో ఎమ్మెల్యే సింధూరరెడ్డి పర్యటిం చారు. ఈ సందర్భంగా రైతు సంక్షేమానికి సిఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలో చేపట్టిన రైతు సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి యేటా రైతుకు రూ 20 వేలు ఇస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 44348 మంది రైతులకు రూ 86.87 కోట్లు రైతున్నల్లో ఖాతాల్లో జమచేసి రైతు బాంధువుడ య్యాడన్నారు. రబీ సీజన్‌లో యూరియా కొరతలేకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రతి రైతుకు అందిచారన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికి సిఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. గౌనిపల్లిలో వీధి దీపాలు వెలుగడంలేదని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. 5 రోజుల్లోగా వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శిని ఎమ్మెల్యే సింధూర ఆదేశించారు. అనంతరం పగడాలవారిపల్లిలో రోడ్డుప్రమాదానికి గురైన చెందిన రంజిత్‌కుమార్‌ను ఎమ్మెల్యే పరామర్శించారు. టి కుంట్లపల్లిలో అనారోగ్యానికి గురైన సీనియర్ కార్యకర్త శ్రీరాములును ఎమ్మెల్యే పరామర్శించి త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు బొల్లం శివారెడ్డి, తెలుగు మహిళా అధ్యక్షురాలు సుభాషిణి, తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపిడీవో శివరాంప్రసాద్‌రెడ్డి, ఏఓ ఇలియాజ్ అహ్మద్, హార్టికల్చర్ అధికారులు లావణ్య, అపర్ణతో పాటు టిడిపి నాయకులు సాకివేల శ్రీనివాసులు, జీవి ఆదినారాయణ, బ్రహ్మానందరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, కుమార్ రాయల్, అబ్లూ హుసేన్, ఆర్‌ఎంపి క్రిష్ణమూర్తి, బోర్‌వెల్ రమణతో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



రైతు సంక్షేమంపై మహిళా రైతుకు వివరిస్తున్న ఎమ్మెల్యే

# నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూస్తాం

## - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

నంబులపూలకుంట, మార్చి 23 ప్రభాతవార్త

వడగండ్ల వర్షముతో పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ప్రభుత్వం నుంచి చెల్లించేలా చూస్తానని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు.

సోమవారం నంబులపూలకుంట మండలంలోని మర్రి కమ్మ దిన్నె గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై ప్రజలు ఉద్దేశించి మాట్లా దారు..అకాల వర్షంతోనష్టపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే నష్టం అంచిన రైతుల వివరాలను అధికారులతో తెలుసుకున్నారు. అనంతరం అధికారులకు నష్ట పోయిన పంటల వివరాలను ఏ మాత్రం నష్టం సంభ వించినది అంచనా వేసి నివేదికలు సిద్దంగా ఉంచుకోవాలని వారికి సూచిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

# చిరుధాన్యాల ఆహారమే ఆరోగ్యానికి రక్షణ

అమడగూరు, మార్చి 23 ప్రభాతవార్త

చిరుధాన్యాల ఆహారమే ఆరోగ్యానికి రక్షణ అని వాసన్ సంస్థ సిబ్బంది పేర్కొ న్నారు. అమడగూరు మండల కేంద్రంలోని ఆర్డీటి స్కూల్‌లో సోమవారం వాసన్ సంస్థ ఆధ్వర్యంలో పోషణ వనిత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అంగనన్‌వాడి సూపర్‌వైజర్ గంగాదేవి, పంచాయతీ కార్యదర్శి మమత మాట్లాడుతూ గ్రామాల్లో వాసన్ సంస్థ పోషణ వనిత కార్యక్రమం ద్వారా చిరుధాన్యాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తోందన్నారు. చిరుధాన్యాల ఆహారాన్ని అలవాటు చేసుకొని ఆరోగ్యం కాపాడు కోవాలన్నారు. చిరుధాన్యాలను పొడి చేసుకుని ఉదయం కాఫీ. టీకి బదులు వాటిని తాగితే శక్తి బాగా ఉంటుందన్నారు. రాగి, సజ్జ, జొన్న, సామలు, కొర్రలు, ఆరికలు ఆహారంగా తీసుకునే వారికి ఎలాంటి జబ్బులు రావన్నారు. ప్రస్తుతం మనం తింటున్న ఆహార ంలో మన శరీరానికి అవసరమైన పోషకాలు లేనందున అనేక జబ్బులకు గురి కావాల్సి వస్తోందన్నారు. కావునా పోషకాలు ఉన్న చిరుధాన్యాలు, ఆకు కూరలు, పండ్లు తినాలన్నారు. ముఖ్యంగా గర్భవతులు కిశోర బాలికలు బిపి, షుగర్ ఉన్నవారు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమములో అంగన్‌వాడి సిబ్బంది, పోషణ వనితలు సల్మా, ముషరత్, గ్రామస్తుఉ, మహిళలు వాసన్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# హనుమద్ పట్టాభిషేక అలంకరణలో సీతారాములు

తాడిపత్రిఅర్బన్, మార్చి 22 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వున్న ఆర్‌వి స్వామి కళ్యాణమండపంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మూడవ రోజు సోమవారం హనుమద్ పట్టాభిషేక అలంకారంలో సీతారాములు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమద్ పట్టాభిషేక అలంకారంలో సీతారాములును ప్రత్యేకంగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వి స్వామి కళ్యాణమండపం పాలకవర్గం అధ్యక్షులు వంకదారి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు కామిశెట్టి నాగభూషణం, కార్యదర్శి కొత్తవెంకట ఆదినారాయణ, సంయుక్త కార్యదర్శి పెండేకంటి చంద్రశేఖర్, కోశాధికారి కామిశెట్టి కిషోర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్‌ఆర్సీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

శింగనమల, మార్చి 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని పోతురాజు కాలువ గ్రామానికి చెందిన వైఎస్ ఆర్సీపీ కార్యకర్త చింతకాయల ప్రతాప్ అకాల మరణం పార్టీ శ్రేణులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. కొన్ని రోజుల క్రితం శివపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రతాప్ తీవ్రంగా గాయపడ్డారు. బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మరణించడం వైఎస్‌ఆర్సీపీ కుటుం బాన్ని కలచివేసిందిఅని వైఎస్‌ఆర్సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి అన్నారు. ప్రతాప్ కుటుంబ సభ్యులకు, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా 15,000 నగదును అందజేశారు. వైఎస్‌ఆర్సిపి కార్యకర్త కుటుం బానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు. వారి కుటుంబం సభ్యులను పరామర్శించిన వారిలో వైఎస్‌ఆర్సిపి నాయకులు శెట్టిపల్లి నరసింహారెడ్డి,నాగన్న, శ్రీనివాసులు వైఎస్‌ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో మరణించిన చింతకాయల ప్రతాప్ (ఫైల్ ఫోటో)

# శింగనమల క్రాస్ వద్ద చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం ప్రారంభిస్తున్న సిఐ కౌలుట్లయ్య

శింగనమల, మార్చి 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శింగనమల క్రాస్ వద్ద సోమవారం రామ్ చరణ్ యాదవ్ ఆధ్వర్యంలో శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం అయినందున శింగనమల క్రాస్ వద్ద అనేక గ్రామాల నుంచి వచ్చి పోయేవారు ఉంటారని అటువంటి వారికి ఈ చలివేంద్రం ఏర్పాటు ద్వారా దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన రామ్ చరణ్ యాదవును అభినందించారు. అనంతరం వచ్చిన ప్రజలకు ఎంపీడీఓ భాస్కర్ మంచినీరు అందించారు. ఈ కార్యక్రమంలో మట్లగొంది సురేంద్ర. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పొలిమేర పెద్దమ్మతల్లి దేవస్థానం హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, మార్చి 23 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని మార్కెట్‌యార్డు వద్ద వున్న పొలిమేర పెద్దమ్మతల్లి దేవస్థానం హుండీని సోమవారం లెక్కించారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. దసరా నుండి ఉగాది వరకు భక్తులు అమ్మవారికి కానుకల రూపంలో సమర్పించిన హుండీని లెక్కించగా మొత్తం 1,44,710 రూపాయల ఆదాయం సమకూరింది. ఒక అజ్ఞాత భక్తుడు అమ్మవారికి బంగారు ఉంగరం సమర్పించాడు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్‌సి, ఎస్‌టి విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

పుట్లూరు, మార్చి 22 ప్రభాతవార్త

వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీమంత్రి, వైసిపి శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలలానాథ్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన ఏర్పాటు చేయనున్న ఎస్‌సి, ఎస్‌టి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయ వంతం చేయాలని కోరుతూ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు పుట్లూరు మండల కేంద్రంతో పాటు ఆరకటివేముల గ్రామాల్లో సోమవారం గ్రామ నాయకులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని తాడిపత్రి రోడ్డులో ఉన్న ఏఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశాన్ని నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షుడు సుధాకర్‌బాబు, వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకరావు, వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షుడు సురేంద్ర హాజరవుతారన్నారు. రాష్ట్ర ఎస్‌సి సెల్ నాయకులు చామలూరు రాజగోపాల్, మిద్ది కుళ్లాయప్ప మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టిల ఐక్యత పార్టీ బలోపేతం వంటి విషయాలపై ఈ సమావేశంలో ప్రస్తావించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు జరుగుతున్నాయని, ఎస్‌సి, ఎస్‌టిలు ఐకమత్యంగా ఉండి వైకాపాను బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి. మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఎస్‌సి, ఎస్‌టి విస్తృతస్థాయి సమావేశానికి నియోజక వర్గంలోని ఎస్‌సి, ఎస్‌టి నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయక ులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి, అన్నమయ్య జిల్లా ఎస్‌సి సెల్ జిల్లా ఇన్‌చార్జ్ చామలూరు రాజగోపాల్. ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి, సత్యసాయి జిల్లా ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షుడు మిద్దె కులాయప్ప. జిల్లా యాక్టివిటీ కార్యదర్శి విష్ణునారాయణ. ఎస్‌సి సెల్ జిల్లా కార్యదర్శి సాకే రామాంజనేయులు, సర్పంచు ఉల్లికళ్ళు నాగభూషణ, పుట్లూరు ఎస్‌సి సెల్ అధ్యక్షుడు సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు రామ్మోహన్, గార్లదిన్నె ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు మూలంటి నారాయణస్వామి, ఎస్‌సి సెల్ మండల కార్యదర్శి రామయ్య, పార్టీ సీనియర్ నాయకులు దసరబుల్లోడు, ఎస్‌సి సెల్ నాయకులు సాకే ఆంజనేయులు, సాకే నాగేంద్ర, జయరాం, పుట్లూరు నాయకులు నాగేశ్వరరావు, సుబ్బు, ఓబులేసు, పవన్, నారాయణస్వామి, మల్లికార్జున, ఓబులరాజు, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

# రోడ్డెక్కిన మాల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ

## - దళితులకు న్యాయం జరగలేదంటూ పోలీసుల తీరుపై మండిపడిన కమలమ్మ



రోడ్డుపై బైటాయించిన కమలమ్మ



కమలమ్మతో మాట్లాడుతున్న పోలీసులు

తాడిపత్రిటౌన్, మార్చి 22 ప్రభాతవార్త

దళితులకు న్యాయం జరగలేదంటూ పోలీసుల తీరుపై మండిపడుతూ మాల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ సోమవారం తాడిపత్రిటౌన్ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయి ంచారు. పోలీసుల పనితీరును నిరసిస్తూ ఆమె పోలీస్‌స్టేష న్ ఎదుట రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. దళితు లకు సంబంధించిన ఓ విషయంలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరి స్తున్నారని, బాధితులకు న్యాయం చేయడంలో విఫలవ ంయ్యాం ని కమలమ్మ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీసుల తీరుపై మండిపడుతూ స్టేషన్ ముందు బైఠాయించడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కమలమ్మ మాట్లాడుతూ దళిత బాధితులకు వెంటనే న్యాయం చేయాలన్నారు. బాధ్యు లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహ రించాలన్నారు.

దళితుల సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించడం తగద న్నారు. న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఆమె హెచ్చరి ంచారు. కమలమ్మ చేపట్టిన ఆందోళన కు మద్దతుగా పలువురు దళిత నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరుకోవ డంతో పోలీస్‌స్టేషన్ ముందు భారీగా జనసమూహం కనిపించింది.

# పోలీసులకు సవాల్‌గా మారిన వరుస చోరీలు

పుట్లూరు, మార్చి 22 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలో గుర్తుతెలియని వ్యక్తులు తరుచూ కేబుల్ వైరు చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్‌గా మారారు. మండలంలోని చింతకుంట, కందికాపుల గ్రామాల్లో పంచాయతీ తాగునీటి బోరుతో పాటు సంగటి నాగిరెడ్డి, ఓబుళరెడ్డి, వెంకటశివారెడ్డి, పుల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రామబయపరెడ్డి, నాగరాజు, తదితర రైతులకు చెందిన మోటార్ల కేబుల్ వైరు చోరీకి గురయింది. ఇలా పుట్లూరు మండలంలో రోజుకు ఏదో ఒక గ్రామంలో రైతుల బోర్ల వద్ద విద్యుత్ కేబుల్ వైర్ల చోరీలకు పాల్పడుతు న్నారు. అలాగే ఆలయాల్లో కూడా చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్‌గా మారారు. దొంగలు కేబుల్ వైరును అడుగు భాగానికి కత్తిరిస్తుం డడంతో వాటిని తిరిగి ఏర్పాటు చేసుకునేందుకు రెండు మూడు రోజులు పడుతోందని ప్రస్తుతం వేసవికాలం కావడంతో చేతికి వచ్చిన పంటకు నీరు అందక పంటను కాపాడు కోలేకపో తున్నా మని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికైనా పోలీసులు దొంగ లపై ప్రత్యేక నిఘా వుంచి చోరీ లు జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.



: వైరు చోరీకి గురైన స్టార్టర్

# సిపిఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి

పుట్లూరు, మార్చి 22 ప్రభాతవార్త

పుట్లూరు మండల కేంద్రంలో సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్ 95వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ మండల కార ్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ భగత్‌సింగ్ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన దేశభక్తుడన్నారు. ఆయనను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి పెద్దిరాజు, చేతి వృత్తి సమాఖ్య మండల అధ్యక్షులు సి.ఓబుళపతి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కె.సురేంద్ర, దేవరాజు, రాజు, నారాయణ, ఆరు, అం కాలమ్మ, రోగమ్మ, గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# బుకింగ్ సీనియారిటీ మేరకు గ్యాస్ పంపిణీ

## - తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి

ఓబుళదేవరచెరువు, మార్చి 23, ప్రభాతవార్త :

మండలంలోని గ్యాస్ వినియోగదారులకు బుకింగ్ సీనియారీ మేరకు ఇళ్లవద్దకే గ్యాస్ రీఫిల్‌ను అందిస్తామని తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి తెలియచేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ విజయనిర్మలతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా గ్యాస్ దిగుమతిలో కాస్త ఆలస్యం అవుతోందన్నారు. ఈ క్రమంలో పంపిణీలో కాస్త ఆలస్యం అవుతోందన్నారు. వినియోగదారులందరికి గ్యాస్ రీఫిల్‌ను బుకింగ్ సీనియారిటీ అధారంగా రీఫిల్‌ను ఇంటికి చేర్చుతామని స్పష్టం చేశారు. ప్రజలు ఎవరూ ఏజన్సీ వద్దకు రావాల్సి న అవసరంలేదని తెలియచేశారు.

# నేడు రైతన్న మీకోసం కార్యక్రమానికి హాజరుకానున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

అమడగూరు, మార్చి 23 ప్రభాతవార్త

ఆమడగూరు మండలంలో మంగళవారం నిర్వహించనున్న రైతన్న మీకో సం కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి హాజరుకానున్నట్లు మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 10.30 గంటలకు పూలకుంటపల్లి పంచాయతీలో, 11.30 గంటలకు గోపాల్‌నాయక్ తండలో, మధ్యాహ్నం 12.30 గంటలకు లోకోజుపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్య కర్తలు, రైతులు హాజరై విజయవంతం చేయాలని నాయకులు పిలుపుని చ్చారు.

# అంగరంగ వైభవంగా బయన్నస్వామి ఊరేగింపు



బయన్నస్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

పుట్లూరు, మార్చి 22 ప్రభాతవార్త

పుట్లూరు మండలం రంగరాజకుంట గ్రామంలో బయన్నస్వామి గుర్రాల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజామునే బయన్నస్వామికి పురోహితులు అభిషేకాలు నిర్వహించి పుష్పాలంకరణ, ఆకుపూజలు, మంగళహారతులు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో బయన్నస్వామి ఊరేగింపు సమయంలో ఇంటింటి వద్ద బయన్నస్వామికి కాయా కర్పూరం అందజేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. అంతేకాకుండా భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 23-03-2026 PM 10:36 Page 1



## వైఎస్ఆర్ సిపి వీడి టిడిపిలోకి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల

అగళి, మార్చి 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని అల్లికెర గ్రామానికి చెందిన కెంపన్న అతనితోపాటు అన్నదమ్ములు వైసిపి పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పసుపు కండువాకప్పి పార్టీలోకిఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపి గత ఐదేళ్ల కాలంలో విధ్వంసక పాలన చేసిందని, తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్ఆర్‌సిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

## భగత్ సింగ్ యువతకు ఆదర్శం

ధర్మవరంటౌన్ , మార్చి 23 ప్రభాతవార్త



భగత్ సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగుమధు, తదితరులు

స్వాతంత్ర్య సమరయోదుడు భగత్ సింగ్ యువతకు ఆదర్శమని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లాఉపాధ్యక్షులు ఓంప్రకాశ్ గౌడ్, యువజన జాగృతి సొసైటీ వ్యవస్థాపకులు వెంకటేశ్ పేర్కొన్నారు. పట్టణలోని పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మేరా యువభారత్, యువజన జాగృతి సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో షసాహీద్ దివస్ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు నిస్వార్థంగా స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని తమ ప్రాణాలను అర్పించారని కొనియాడారు.దేశభక్తిమార్గంలో యువత నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున. అధ్యాపకులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో సర్దార్ భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోభగత్సింగ్ చిత్రపటానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, యువజనసంఘం జిల్లా అధ్యక్షులు సకల రాజ, సీపీఐ పట్టణకార్యదర్శి రవి. సహాయకార్యదర్శి రమణ.పీఎస్ యూ విద్యార్థిసంఘరం రాష్ట్ర అధ్యక్షులు మంజులనరేంద్రలు పూలమాల వేసి నివాళులర్పించారు.

## లాభసాటిగా మార్చేందుకే రైతన్న మీకోసం కార్యక్రమం



రైతన్న మీకోసం కార్యక్రమం పై రైతులకు వివరిస్తున్న నాయకులు అధికారులు

రొళ్ల మార్చి 23 (ప్రభాతవార్త):

వ్యవసాయరంగాన్ని లాభదాయకంగా, పటిష్టంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం రైతన్న.. మీకోసం కార్యక్రమం చేపట్టిందని మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి స్వామి, కుంచిటి గా వక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప పేర్కొన్నారు. సోమవారం రొళ్ల మండలం దొడ్డేరి గ్రామంలో సచివాలయ సిబ్బంది స్థానిక టిడిపి నాయకులు కలిసి రైతన్న ..మీకోసం కార్యక్రమం నిర్వహించారు. తోలుతూ.. ఇంటింటికి వెళ్లి రైతన్న మీకోసం కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ..నీటి భద్రత, డిమాండ్ కు అనుగుణంగా పంటల ప్రణాళిక, ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం,ఆహార శుద్ధి పరిశ్రమను విస్తరించడం, నిరంతర ప్రభుత్వ మద్దతు, ఎరువుల వాడకం తదితరఅంశాలపై రైతులకువివరించారు.ఈ కార్యక్రమంలో సింగల్‌విండో అధ్యక్షులు దాసిరెడ్డి,మండల కన్వీనర్ ఈరన్న, యువ నాయకులు భరత్, సచివాలయ సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అశ్వర్థనారాయణ

మడకశిర టౌన్ మార్చి 23 ప్రభాతవార్త

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా న్యాయవాది అశ్వత్ నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సోమవారం న్యాయవాదులందరూ కలిసి మడకశిర పట్టణంలోని బార్ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది న్యాయవాది అశ్వత్ నారాయణ రెండవసారి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా క్రిష్టప్ప ,సెక్రటరీగా ఉమేష్ చంద్ర, జాయింట్ సెక్రెటరీగా కృష్ణమూర్తి, ట్రెజరర్‌గా నాగరాజు, లైబ్రరీ ఇన్చార్జిగా రంగనాథ్, ఎన్నిక కావడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గోవిందరాజు. నారాయణ గౌడ్.రఘునాథ శాస్త్రి.కరియన్న. శ్రీనివాసులు.రాధాకృష్ణ.గోవర్ధన్ రెడ్డి.గోపాల్ రావు.పలారం లోకేష్.త్రిలోక్.మురళీకృష్ణ.బాబు నాయక్ భాస్కర్. హనుమంత రాయుడు.నరసింహమూర్తి.తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు

బత్తలపల్లి, మార్చి 23 ప్రభాతవార్త



దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న అధికారులు

ప్రముఖ సంఘ సంస్కర్త,శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రమైన బత్తల పల్లి లోని మండల పరిషత్ కార్యాలయంలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులుఅర్పించారు.ఈ సంద ర్భంగా ఆయన ప్రజలకు చేసినసేవలు సేవాగుణాన్ని గురించి స్మరించుకుం టూ కొనియాడారు. ముఖ్యంగా శెట్టిబలిజ సమాజానికి విద్య,ఐక్యత, గౌర వం తీసుకువచ్చిన గొప్పసామాజికసంస్కర్తగా గుర్తింపుపొందాడని గుర్తుచేసుకున్నారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి వారి అభ్యున్నతికి విశేషంగా కృషిచేశారన్నారు. ఆయన జయంతిని ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తోందని బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన దొమ్మేటి వెంకటరెడ్డి సేవలను మండల ప్రజా పరిషత్ సిబ్బంది స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహనాయుడు, డిప్యూటీ ఎంపీడీవో క్రిష్టప్ప, సచివాలయాల అధికారి రామ్మోహన్ నాయుడు,కార్యాలయ ఏవో మల్లికార్జున,వివిధ పార్టీలకు చెందిన నేతలు చల్లా బొజ్జి,చల్లా శ్రీనివాసులు, సర్పంచ్ చల్లా కరుణాకర్ నాయుడు,సంఘాల సూరి,మాదిరెడ్డి చెన్నారెడ్డి,మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాల వద్ద నూతన బోర్

### మాట నిలబెట్టుకున్న మంత్రి సవిత



సోమందేపల్లి ఉర్దూ పాఠశాల వద్ద బోర్ వేస్తూ పూజలు నిర్వహిస్తున్న కూటమి నాయకులు

సోమందేపల్లి మార్చి 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారు మంత్రి సవిత, సోమవారం స్థానిక ఉర్దూ పాఠశాల ముందు నూతన బోర్ వేయడంకి మండల, కన్వీనర్ నడింపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డీవీ ఆంజనేయులు, హిందూపురం పార్లమెంట్ తెదేపా కార్యదర్శి నీరుగంటి చంద్ర, పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి సమక్షంలో త్రాగు నీరు కోసం నూతన బోర్ కి పూజలు చేసారు, బంగారు షాపు షాషా నీరు ఇక్కడ పడతాయని పాయింట్ పెట్టగా, గ్రామ పెద్దలు గంగమ్మ కోసం పూజలు చేసారు,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో భాగంగా మంత్రి సవిత గ్రామం లోని ఉర్దూ పాఠశాల , డి ఎల్ రోడ్డులోని ప్రజలకు దాహార్తి తీర్చడానికి ఈ నూతన బోర్ ని మంత్రి వేయిస్తున్నారని, మంత్రి ఆదేశాలతో కూటమి నేతలు దగ్గర ఉండి కార్యక్రమాన్ని నిర్వహించారు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు నేతలు, బోర్ వెల్ అనిల్ బోర్ పనులు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

## గంజికుంటలో రైతన్న మీకోసం



రైతులతో కలిసి కరపత్రాలను విడుదల చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

వజ్రకరూరు, మార్చి 23 ప్రభాతవార్త

మండలంలోని గంజికుంట గ్రామంలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడిఏ సత్యనారాయణ మాట్లాడుతూ అగ్రిటెక్ ద్వారా రైతుల చేతుల్లోనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందన్నారు. సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా రైతులు వారి పంటల దిగుబడిని గణనీయంగా పెంచుకోవచ్చని సూచించారు. వ్యవసాయంలో డిజిటల్ విధానాలు, రిమోట్ సెన్సింగ్, ఇతర ఆధునిక సాంకేతిక పద్ధతులను ఉపయోగించడం ద్వారా మంచి ఫలితాలు సాధ్యమవుతాయని వివరించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పలు పథకాలు గురించి వివరిస్తూ వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మధుకర్, ఉరవకొండ సాంకేతిక వ్యవసాయ అధికారి భరత్ రాజ్, గ్రామ వ్యవసాయ సహాయకులు రాజా, ఎంపీఈవోలు ప్రమీల, రామక్రిష్ణ, మోహన్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ డి సీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకర్



నూతన ఎస్‌డిసిగా బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీకర్

పుట్టపర్తి, మార్చి 23, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ ( ఎస్ డి సి)గా పి.శ్రీకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. రైతులకు నష్టపరిహారం చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూస్తామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాజెక్టు పనులను సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## క్లస్టర్ ఇన్‌చార్జీల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న బేగార్లపల్లి రవి



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న బేగార్లపల్లి రవి

మడకశిర మార్చి 23 ప్రభాతవార్త:

మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్ శిక్షణ కార్యక్రమం మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్. రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామిల ఆదేశాల మేరకు క్లస్టర్ ఇన్ చార్జ్‌ల శిక్షణా తరగతులలో బేగార్లపల్లి రవి పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమం అయిన తర్వాత రవి తన అనుభవాలను వివరించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని తెలియజేశానని చరవాణి ద్వారా బేగార్లపల్లి రవి తెలిపారు.

## పదవ తరగతి పరీక్షకు 29 మంది విద్యార్థుల గైర్హాజరు

### -సజావుగా కొనసాగిన లెక్కలు పరీక్ష

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త

10వ తరగతి పరీక్షల్లో భాగంగా సోమవారం జరిగిన లెక్కలు పరీక్షకు 29 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప తెలిపారు. 5 సెంటర్లలో జరిగిన పరీక్షకు 1,206 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 29 మంది గైర్హాజరుకాగా 1,177 మంది హాజరయ్యారు. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65073) 250 మంది విద్యార్థులకుగాను ఇద్దరు గైర్హాజరుకాగా 248 మంది హాజరయ్యారు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65074) 250 మంది విద్యార్థులకుగాను ఏడుగురు గైర్హాజరుకాగా 243 మంది హాజరయ్యారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65075) 246 మంది విద్యార్థులకుగాను నలుగురు గైర్హాజరుకాగా 242 మంది హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పరీక్షా కేంద్రంలో (కోడ్: 65076) 250 మంది విద్యార్థులకుగాను ఆరుగురు గైర్హాజరుకాగా 244 మంది హాజరయ్యారు. ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65077) 210 మందికిగాను 10 మంది గైర్హాజరుకాగా 200 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈవో వివరించారు.



వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల పరీక్షా కేంద్రంవద్ద విద్యార్థుల సందడి

## ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు..

పుట్టపర్తి(కలెక్టరేట్), మార్చి 23, ప్రభాతవార్త



దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ , జెసి తదితరులు

ప్రముఖ సామాజిక సంస్కర్త, శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, ముఖ్యంగా శెట్టిబలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం పెంపొందించడానికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి, వెనుకబడిన వర్గాల సామాజిక అభివృద్ధికి ఆయన పునాదులు వేశారనీ, ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ విజయసారధి, ఆర్డీఓ సువర్ణ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, జిల్లా బిసి సంక్షేమ అధికారి రాజేంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వార్త ప్రభావం...కదిలిన యంత్రాంగం

రొళ్ల మార్చి23(ప్రభాతవార్త):



వివాదాస్పద స్థలాన్ని పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారుల దృశ్యం

మండలంలోని బిజీ హళ్లి పరిధిలోని ఒక వివాదాస్పద రోడ్డు సమస్య పై సోమవారం "వార్త" దిన పత్రికలో రైతు కష్టాలు అధికారులు పట్టించుకోరా..అనే ప్రచురితమైన కథనం అధికార యంత్రాంగాన్ని కదిలించింది. పత్రికలో వెలుగులోకి వచ్చిన అంశాలను మండల అధికారులు ప్రధానంగా తీసుకుని వెంటనే విచారణకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు సోమవారం రెవిన్యూ అధికారులు వీఆర్వో నాగరాజు సర్వేయర్ కిరణ్ కుమార్, జయరాం, హ్యూమన్ రైట్స్ చంద్ర బసప్ప తదితరులు ప్రత్యక్షంగా సందర్శించి వివాదాస్పద స్థలాన్ని పరిశీలించారు.పంచాయతీ రికార్డులు, స్థలానికి సంబంధించిన పత్రాలు, అనుమతుల వివరాలను పరిశీలించారు.అలాగే బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకు న్నారు.రోడ్డుకు వివాదాస్పద ఆరోపణలు ఉన్న పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు సమర్పిస్తామని రెవిన్యూ సిబ్బంది తెలిపారు.

## బీసీ రక్షణ చట్టం అమలు చేయాలి

### బీసీవై పార్టీ డిమాండ్

పుట్టపర్తి టౌన్, మార్చి 23, ప్రభాతవార్త



కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తున్న బీసీవై పార్టీ నాయకులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ రక్షణ చట్టం అమలు చేయాలని బీసీవై పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ వరప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం ఈ సందర్భంగా రాష్ట్రంలో బీసీల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రెండు సంవత్సరాల దాటిన బీసీ రక్షణ చట్టం అమలులోకి తేలేదని పేర్కొంటూ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, రాష్ట్రంలోని బీసీలకు బీసీ రక్షణ చట్టం అమలు చేసి, రాజధాని ప్రాంతమైన అమరావతిలో బిసిల కొరకు వెయ్యి ఎకరాలు భూమి కేటాయించాలని, ఉద్యోగ నియామకాలు, సమగ్ర కులగణన చేపట్టాలని, రాజకీయ రిజర్వేషన్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు 44 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ యాదవ్, ఓబన్న యాదవ్, కిష్టప్ప, రమేష్, సుదర్శన్, రామకృష్ణ, రాజు, గంగాధర్, రాము, ఆది తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ యూనివర్సిటీలో...బెస్ట్‌గా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

### - పాల్గొన్న 9 అగ్రగామి కంపెనీలు...27 మంది ఉద్యోగాలకు ఎంపిక

### -చైర్మన్ భరత్‌లాల్‌మీనా ఆధ్వర్యంలో కార్యక్రమం

గోరంట్ల, మార్చి 23 ప్రభాతవార్త



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో చైర్మన్ బృందం

గోరంట్ల మండలంలోని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో అనేకమంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయి. బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ, 1ఎం1బి సంస్థ సహకారంతో వ్యవసాయ మరియు ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ఒక ప్లేస్‌మెంట్ జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించింది. ఇది విద్యార్థులకు పరిశ్రమల నాయకులతో సంభాషించడానికి మరియు కెరీర్ అవకాశాలను అన్వేషించడానికి ఒక అద్భుతమైనవేదికగా నిలిచింది. ఈకార్యక్రమంలో గోద్రేజ్ ఆగ్రోవెట్, జూబిలెంట్ ఫుడ్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ, జి.ఆర్.బి.డెయిరీ ఫుడ్స్, కోకాకోలా బెవరేజెస్, టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్‌కాన్, హ్యుందాయ్ మరియు హ్యుందాయ్ గ్లోవిస్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీలనుండి హెచ్ఆర్ ప్రతినిధులుపాల్గొన్నారు. ఈసంస్థలు వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, తయారీ మరియు టెక్నాలజీ వంటి రంగాలలో అవకాశాలను అందించాయి. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో మొత్తం 27 మంది విద్యార్థులు విజయవంతంగా ఎంపికయ్యారు, ఇది విశ్వవిద్యాలయానికి ఒక ముఖ్యమైన విజయంగా నిలిచింది. ఛైర్మన్ భరత్‌లాల్‌మీనా, ఛాన్సలర్ డాక్టర్ రూప వాసుదేవన్, అకడమిక్ ఛైర్‌పర్సన్ డాక్టర్ నాగజ్యోతి, డీన్ డైరెక్టర్ (రీసెర్చ్ఇన్నోవేషన్) డాక్టర్‌రామ్‌గోపాల్‌మోపురి ఎంపికైన విద్యార్థులను అభినందించి వారి కృషిని ప్రశంసించారు. వృత్తిపరమైన విజయానికి నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ అనుభవం, మరియు నిరంతర అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను వారు వివరించారు. ఉద్యోగ మేళా విద్యార్థులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, పరిశ్రమవిద్యాసంస్థల సహకారాన్ని ప్రోత్సహించడం, మరియు అర్థవంతమైన వృత్తి అవకాశాలను కల్పించడం పట్ల విశ్వవిద్యాల యానికి ఉన్న బలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందని పలువురు పేర్కొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో పలు కంపెనీల ప్రతినిధులు

## ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

పుట్టపర్తి(కలెక్టరేట్), మార్చి 23, ప్రభాతవార్త

ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయ సారధి,ఆర్డీఓ సువర్ణ ప్రజల నుండి 214 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.

## బీసీ రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలి

### -పీజీఆర్ఎస్‌లో విన్నవించిన భారత చైతన్య యువజన పార్టీ

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

వెనుకబడిన తరంగతులు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనుకబాటుతనం, చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దడానికి, బీసీల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన బీసీ రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని భారత చైతన్య యువజన పార్టీ కోరింది. జిల్లా కేంద్రం అనంతపురంలోని కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బెస్త పవన్‌కుమార్, విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ సురేష్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ జటా రామ్మోహన్ యాదవ్, మహిళా విభాగం నాయకురాలు వెంకటలక్ష్మి ఈ మేరకు అధికారులకు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీల డిమాండ్లను పరిష్కరించాలన్న డిమాండ్‌తో బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 22న విజయవాడలో బీసీ సింహగర్జన జరిగిందన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలో బీసీలకు వెయ్యి ఎకరాల భూమి కేటాయించాలని, రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టాలని, విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 44శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ కార్పొరేషన్‌లకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. ఏప్రిల్ 11న బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శాంతియుత పద్దతిలో అమరణ నిరాహార దీక్ష చేపట్టాలని నిర్ణయం జరిగిందని వివరించారు.

## అన్నదాత అధైర్య పడవద్దు, విపత్తుల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరైతును ఆదుకుంటాం

### బిజెపి ఇన్చార్జ్ హరీష్ బాబు

తాడిమర్రి మార్చి 23 (ప్రభాతవార్త)



అకాల వర్షంతో దెబ్బతిన్న అరటి తోటను పరిశీలిస్తున్న హరీష్ బాబు

మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాయన పల్లి గ్రామంలో పర్యటించిన ఆయన ఇటీవల అకాల వర్షంతో అరటి పంటను కోల్పోయిన తొట్టిపెద్దయ్యను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని విపత్తుల వల్ల పంటలు కోల్పోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు చర్యలు చేపడుతుందని అన్నారు. కావున ఏ ఒక్క రైతు అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్, రైతులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగల చైతన్య సదస్సు జయప్రదం చేయాలి



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 23 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా దళితులపై నమోదు అయిన ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసుల న్యాయ విచారణకు రాష్ట్ర కోర్టు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజనప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఆయన మాదిగ చైతన్య సదస్సు పోస్టర్లను విడుదల చేశారు. ఈ నెల 30న జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామదాసు, రామాంజి, శివరాం, అంజి, లాలు, శివ, ఓబులేసు, రమణ, బండల రామాంజి, సలీం, వెంకటరాముడు, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే జాగ్రత్తలు తప్పనిసరి

**-పెద్ద కౌకుంట్ల డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు.వెంకటరమణ**

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త


వ్యవసాయ కూలీలకు అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ

ఎండలో తిరిగే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బ బారిన పడకుండా ఉంటారని పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు.వెంకటరమణ అన్నారు. మండల పరిధిలోని చిన్నకౌకుంట్ల గ్రామంలో సోమవారం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీచందన పర్యవేక్షణలో ప్రజలకు వడదెబ్బపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యు.వెంకటరమణ మాట్లాడుతూ వేసవి ఎండలు మండిపోతున్న సమయంలో ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, గర్భవతులు, పంట పొలాల్లో పనిచేసుకునే రైతులు, వ్యవసాయ కూలీలు తప్పక జాగ్రత్తలు పాటించాలన్నారు. బయటికి వెళ్లాల్సి వస్తే ఉదయం 11 గంటలలోపే తమ పనులను ముగించుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తలకు రుమాలు, గొడుగులు, టోపీలు ధరించాలని, అరగంటకు ఒకసారి నీరు తాగాలన్నారు. శరీర ఉష్ణోగ్రత పెరగడం, తల తిరగడం, తీవ్రమైన తలనొప్పి, చెమట పట్టకపోవడం, వాంతులు కావడం లాంటివి వడదెబ్బ లక్షణాలని, వడదెబ్బ తీవ్రమైతే స్పృహ కోల్పోవడం జరుగుతుందన్నారు. అలాంటి లక్షణాలు గుర్తించినట్లయితే వెంటనే పీహెచ్‌సీను సందర్శించి డాక్టర్‌ను సంప్రదించి చికిత్స చేయించుకోవాలన్నారు. ఎండలో పనిచేసుకునే వారు తమవద్ద తప్పక ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఉంచుకొని నీరసంగా అనిపిస్తే తాగాలన్నారు. వడదెబ్బపట్ల నిర్లక్ష్యం వహిస్తే అది ప్రాణాంతకం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అరుణకుమారి, సూపర్‌వైజర్ యుగంధర్, ఏఎన్ఎం కళావతి, ఆశ కార్యకర్తలు ఈశ్వరమ్మ, మహాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అగళి మండల రజక సంఘం అధ్యక్షులుగా శ్రీనివాసులు


శ్రీనివాసులను ఏక గ్రీవంగా ఎంపిక చేసిన జిల్లా అధ్యక్షులు

అగళి, మార్చి 23 ప్రభాతవార్త

అగళి మండల రజక సంఘం అధ్యక్షులుగా శ్రీనివాసులు, కన్వీనర్, కార్యదర్శిగా రాజశేఖర్‌ను ఆ సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మైలార లింగేశ్వరస్వామి దేవాలయం వద్ద అధ్యక్షుని ఎంపిక కోసం సమావేశం జరిగింది. రజక అభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, ఉపాధ్యక్షులు రవి, కార్యదర్శి జయరాములు ఆధ్వర్యంలో ఈ ఎంపిక జరిగింది. నూతనంగా ఎంపికైన అధ్యక్ష, కార్యదర్శులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కుల బాంధవులు రజకుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# ఘనంగా RK పార్థ జన్మదినం వేడుకలు

**తన తల్లిదండ్రులు, తమ్ముడు,ఆత్మీయుల నడుమ కేకు కట్టింగ్**

సోమందేపల్లి మార్చి 23 ప్రభాత వార్త


తల్లిదండ్రులతో కలిసి కేక్ కట్ చేస్తున్న పార్థసారథి

మండల కేంద్రంలో సాయి నగర్ నివాసులైన RKFMS అధినేత మాజీ సర్పంచ్ రమాకాంత్ రెడ్డి తనయుడు, RKFMS సీఈఓ పార్థసారథి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు , సోమవారం తన నివాసంలో తన తల్లిదండ్రులు, శిరీనీలీ ఉద్యోగులు, ఆత్మీయులు,సన్నిహితులు, పాత్రికేయులు, నడుమ తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం, స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, పట్టణంలో వృద్ధులకు, అనాథలకు పండ్లు, బ్రెడ్లు పార్థసారథి తమ్ముడు వారి బృందం అందజేయడం జరిగింది, తమ కార్యాలయంలో తన తల్లిదండ్రులుతో కలిసి కేకు కట్‌చేసి తల్లిదండ్రులకు తినిపించారు, ఆత్మీయుల నుండి శుభాకాంక్షలు అందుకున్నారు శిరీ పార్థసారథిరెడ్డి,ఈ సందర్భంగా అతిథులకు విందు ఏర్పాటు చేసారు, తనకు ప్రత్యక్షంగా పరోక్షంగా వాట్స్ అప్, ఫేస్బుక్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో శిరీ యస్వంత్,శిరీనీలీ టీం, విలేఖరులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమినేతల చిత్రపటాలకు పాలాభిషేకం

బత్తలపల్లి, మార్చి 23 ప్రభాతవార్త


కూటమి నేతల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న బీజేవైఎం నాయకులు

తెలుగు సంవత్సరాదిన కూటమి ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసిన సందర్భంగా కూటమినేతల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. సోమవారం మండల కేంద్రమైన బత్తలపల్లి లోని నాలుగు రోడ్ల కూడలిలో మంత్రి నియోజక వర్గ ఇంచార్జ్ కగ్గోలు హరీష్ బాబు, సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జీఎం శేఖర్,యువ మోర్చా నాయకుల సూచనల మేరకు జాబ్ క్యాలెండర్ ను స్వాగతిస్తూ కృతజ్ఞతతో బిజెపి యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండగల నరేష్, జిల్లా యువ మోర్చా కార్యదర్శి సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ,సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి సత్యకుమార్ యాదవ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు,బిజెపి మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కోటి సుధా,బీజేపీ నాయకులు తిరుపతయ్య,సాకే గోపాల్,బొంతల పోతులయ్య, కపాడం చందు,కోటి సురేష్,బొంతల ఉజ్జినప్ప తదితరులు పాల్గొన్నారు.

# రేణిమాకులపల్లిలో జరిగిన దాడి కేసులో ఆరుగురి అరెస్టు

**-ఉరవకొండ యుపీఎస్ సీఐ బి.మహానంది**

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని రేణిమాకులపల్లి గ్రామంలో ఈనెల 20వ తేదీన జరిగిన దాడికేసులో నిందితులుగా ఉన్నవారిలో ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఉరవకొండ యుపీఎస్ సీఐబి.మహానంది తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఐ వివరాలు వెల్లడించారు. బాధితుడు బోయ ధనుంజయ పిర్యాదు మేరకు సదరు దాడి ఘటనపై 17 మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఇందులో ఆరుగురిని పెన్నహోబిళం బస్టాండ్ దగ్గర అరెస్టు చేసి కోర్టుకు హాజరుపర్చగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారన్నారు. కేసులోని మిగిలిన వారు పరారీలో ఉన్నారని వారిని కూడా అరెస్టు చేస్తామన్నారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇలాంటి దాడులకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ బి.మహానంది స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

# వడగండ్ల వర్షం..కన్నీటినీ మిగిల్చింది

రొళ్ల మార్చి23(ప్రభాత వార్త)


వర్షానికి వాటిల్లిన నష్టాన్ని వివరిస్తున్న రైతు చిక్కన్న కుటుంబ సభ్యులు

పుస్తెలు తాకట్టు పెట్టి, బయట అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి మరీ దానిమ్మ పంటను రైతు సాగు చేశారు. నాలుగు నెలలు రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడ్డారు.మరో మూడు నెలల్లో చేతినిండా డబ్బు వస్తుందని సంబరపడ్డారు.పంటంతా ఇంటికి చేరితే రుణాలు తీర్చవచ్చని ఆశపడ్డారు. కానీ ఆ ఆశలపై అకాలవర్షాలు నీళ్లు చెల్లింది.ఈనెల 18వ తేదీన కురిసిన వడగండ్ల వానకు రొళ్ల మండలం ఎం.రాయపురం గొల్లహట్టి గ్రామానికి చెందిన రైతు చిక్కన్న తీవ్రంగా నష్టపోయాడు. చిక్కన్న తనకున్న 2ఎకరాలలో దానిమ్మ పంట సాగు చేశాడు. పంటకు రూ.2లక్షలు వరకు ఖర్చు చేసినట్లు చెప్పాడు. ఇటీవల కురిసిన వడగళ్ల వానకు పంట పూర్తిగా దెబ్బ తిందని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. చేతికి వచ్చుంటే తనకు రూ.10 లక్షల వరకు ఆదాయం వచ్చేదన్నారు. అకాల వడగళ్ళ వర్షంతో తనకు తీవ్ర న్నష్ట వాటిల్లిందన్నారు.దానిమ్మ పంట పూర్తిగా నేలవాలిందన్నారు.ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తపరిచాడు. రైతు అభ్యర్థన మేరకు సోమవారం రైతు సేవ సిబ్బంది దానిమ్మ పంటను పరిశీలించి జరిగిన నష్టాన్ని గుర్తించినట్లు రైతు తెలిపాడు.

# ఆర్డిటిని రక్షించుకునేందుకు చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయండి

బత్తలపల్లి, మార్చి 23 ప్రభాతవార్త


ఎస్పీకి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్,దళిత బిఎస్పీ సంఘాల నేతలు

పేదల సంస్థ ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు ఎఫ్సిఆర్ఏ పునరుద్ధరణ కోరుతూ ఫెర్రర్ ఘాట్ నుండి కలెక్టరేట్ వరకు చేపట్టనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని ఏపీ మాదిగ రక్షణ పోరాట సమితి నాయకులు పేర్కొన్నారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను ఏపీ మాదిగ రక్షణ పోరాట సమితి నాయకులు కలిశారు.ఈ సందర్భంగా ఆర్డిటి సంస్థను రక్షించుకుందాం మనే నినాదంతో బత్తలపల్లిలోని ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్ సమాధి దగ్గర నుండి శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఏప్రిల్ 4వ తేదీ నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు మాదిగ రక్షణ పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టనున్న పాదయాత్రకు అనుమతి ఇవ్వాలంటూ బీఎస్పీ,దళిత సంఘాల నాయకులతో కలిసి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు.తమ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపినట్లు పోరాట సమితి నాయకులు పేర్కొన్నారు.

# జనసేన కార్యకర్తకుటుంబానికి చిలకం చేయూత

ధర్మవరంటౌన్ , మార్చి 23 ప్రభాతవార్త


బాధిత కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి

తాడిమర్రి మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన జనసేనపార్టీ కార్యకర్త అనిల్ కుమార్ ఇటీవల ముదిగుబ్బలో ఓ కార్యక్రమానికి వెళ్లా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. చేతికి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అనిల్ కుమార్ కుటుంబసభ్యులను జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి ఆయన ఆరోగ్యపరిస్థితిని అడిగితెలుసుకుని రూ.15వేలు ఆర్థికసాయం అందజేశారు.

# ప్రధాన మురుగునీటి కాలువను శుభ్రం చేయించండి

**-తహశీల్దార్‌కు విన్నవించిన ఎంపీటీసీ, స్థానికులు**

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త


తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పట్టణంలోని అరబిక్ ఫైనాన్స్ కల్ వద్దగల మస్జీద్ పక్కనగల పెద్ద మురుగునీటి కాలువ పూర్తిగా నిండిపోయి మురుగు మొత్తం రోడ్లపై అక్కడి నుండి ఇళ్లవద్దకు చేరి అపరిశుభ్రత నెలకొందని వెంటనే కాలువను శుభ్రం చేయించాలని స్థానిక ఎంపీటీసీ వన్నూర్ సాబ్, కాలనీకు చెందిన జిలాన్‌బాషా, రఫీక్ తదితరులు కోరారు. పట్టణంలోని స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వారు తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్‌కు ఈ మేరకు వినతిపత్రం అందించారు. మురుగు కాలువలో మురుగుతోపాటు ప్లాస్టిక్ వ్యర్థాలు నిండిపోయాయని దీంతో దోమల వ్యాప్తి అధికంగా ఉండి స్థానిక ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాలువను శుభ్రం చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## మీ సేవ కేంద్రంలో రేషన్ కార్డు సేవలను సద్వినియోగం చేసుకోండి తహశీల్దారు శ్రీధర్

గుడిబండ మార్చి 23 ప్రభాతవార్త


తహశీల్దారు శ్రీధర్

మండల కేంద్రంలోని మీసేవ కేంద్రాలలో అందించే రేషన్ కార్డు సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు శ్రీధర్ తెలిపారు.ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ రేషన్ కార్డు సేవలకు సంబంధించి అన్ని సేవలు మీసేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని,నూతన రేషన్ కార్డు దరఖాస్తు, చేర్పులు , మార్పులు,చిరునామా వంటి సేవలను మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు.

# భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు ఆదర్శప్రాయం

**-వర్ధంతి కార్యక్రమంలో ఏఐఎస్ఏ, పీఎస్‌యు నాయకులు**


ఏఐఎస్ఏ, పీఎస్‌యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త

భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల త్యాగం నేటి యువతకు ఆదర్శప్రాయమని ఏఐఎస్ఏ, పీఎస్‌యు నాయకులు అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలో సోమవారం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీఎస్‌యు జిల్లా అధ్యక్షులు భాస్కర్, ఏఐఎస్ఏ నియోజకవర్గ అధ్యక్షులు మంజు మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల దాస్యశృంకలాల నుంచి భరతమాత విముక్తి కోసం పోరాటాలు చేసి అతి పిన్నవయసులోనే ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు చిరస్మరణీయులన్నారు. నేటి యువత వారి దేశభక్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌యు నియోజకవర్గ అధ్యక్షులు తులసి, ఏఐఎస్ఏ నాయకులు చరణ్, శివ, వంశీ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్

**-వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి**

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త


స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

భగత్‌సింగ్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని ఆయన దేశభక్తి అనుసరణీయమని వక్తలు అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి కొందరు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్‌సింగ్ బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా విప్లవం నడిపి వారికి కంటిమీద కునుకు లేకుండా చేశారన్నారు. లాలా లజపత్‌రాయ్ హత్య నేపథ్యంలో ఒక పోలీసు అధికారిని కాల్చినందుకు అతనితోపాటు అతని సహచరులు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ను 1931లో ఉరితీశారన్నారు. ఆయన త్యాగం, దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో చాబాల ఈశ్వరయ్య, చినపోలు గోవిందు, కరుబ రమేష్, వడ్డే శివకుమార్, ఉప్పర ఎర్రిస్వామి, మహేష్, ఆకుతోట రాము, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండలోని ప్రైవేటు ట్యూషన్లపై చర్యలు తీసుకోండి

**-ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విన్నవించిన ఏఐఎఫ్‌డీఎస్**

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త


తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ పట్టణంలో ప్రైవేటు ట్యూషన్ల పేరుతో భారీ దోపిడి జరుగుతోందని వెంటనే నిర్వాహకులపైన చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సి.ఎం.సిద్ధు కోరారు. పట్టణంలోని స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన యూనియన్ జిల్లా అధ్యక్షుడు నందు, జిల్లా నాయకులు తరుణ్‌తో కలిసి తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్‌కు ఈమేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సి.ఎం.సిద్ధు మాట్లాడుతూ నవోదయ, సైనిక్ స్కూల్, గురుకుల ప్రవేశాల పేరుతో విద్యార్థులను బురిడి కొట్టిస్తూ ట్యూషన్ల నిర్వాహకులు కొందరు వేలాది రూపాయల ఫీజులు వసూళు చేసుకొంటున్నారని ఆరోపించారు. ట్యూషన్ల నిర్వాహకులు విద్యాహక్కు చట్టాన్ని యధేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని రిజిస్ట్రేషన్లు లేకనే సంస్థలు నిర్వహిస్తున్నారన్నారు. అర్హత లేని వారితో విద్యాబోధన చేయిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారని వెంటనే విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఈనెల 31న, ఏప్రిల్ 1,2 తేదీల్లో జరిగే విగ్రహ ప్రతిష్టాపనకు విచ్చేయండి

**-ఆహ్వానించిన కొర్రపాటి మల్లికార్జున, బోదపాటి గోవిందప్ప**

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త


సీఐ బి.మహానంది, తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్‌కు ఆహ్వానపత్రికలు అందిస్తున్న దృశ్యాలు





మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో కొండపైగల లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ఈనెల 31, ఏప్రిల్ 1,2 తేదీల్లో జరిగే లక్ష్మినరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి వచ్చేయాలని ఉరవకొండ యుపీఎస్ సీఐ బి.మహానంది, తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్, ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్, ఏఎస్ఓ బి.రామకృష్ణుడు, ఉపాధిహామీ ఏపీవో కె.సుజాత, విద్యుత్ శాఖ ఏఈ గురుమూర్తిను ఆహ్వాన కమిటీ పెద్దలు కొర్రపాటి మల్లికార్జున, బోదపాటి గోవిందప్ప ఆహ్వానించారు. సోమవారం ఉదయం పట్టణంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులను కలిసి ఆహ్వాన పత్రికలను అందించారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని వారు వివరించారు.

# 26న ఎక్సైజ్ కేసులో పట్టుబడ్డ సుమో వాహనం వేలం

**-ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉరవకొండ ఇన్‌స్పెక్టర్ ఆర్.రవిచంద్ర**

ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త


ఉరవకొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆర్.రవిచంద్ర

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ కేసులో పట్టుబడి ప్రభుత్వానికి జప్తు కాబడిన టాటా సుమో వాహనాన్ని ఈనెల 26వ తేదీన గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఉరవకొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆర్.రవిచంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు 3,000 రూపాయలు దరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. వేలంలో పాల్గొనేవారు ఆధార్, పాన్ కార్డు ప్రతులతో రావాలని ఇన్‌స్పెక్టర్ వివరించారు.

## మాజీ మంత్రి వెంకటరమణప్ప సమక్షంలో జె డి యస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిక


మాజీ మంత్రి వెంకటరమణప్ప సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన జెడిఎస్ కార్యకర్తలు

పావగడ, మార్చి 23 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి వెంకటరమణప్ప సమక్షంలో తాలూకాలోని వైయన్ హుసకోటె హోబిళి జాలోడు గ్రామంలో దాదాపు 20 కుటుంబాలు పైగా జేడిఎస్ పార్టీ నుంచి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పావగడ నియోజకవర్గం లో మాజీ మంత్రి వెంకటరమణప్ప, ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే, తుముల్ అధ్యక్షుడు, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ హెచ్ వి వెంకటేష్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు అదేవిధంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మాజీ గ్రామపంచాయతీ మెంబర్ చంద్రణ్ణ, పీహెచ్ చలపతి, శివప్ప, హున్నూరప్ప, హనుమంతరాయప్ప, కరియణ్ణ తదితరులు ఉన్నారు.

## లక్ష్మీ తారమ చెన్నకేశవ స్వామి రథోత్సవం, రైతు సంబరాల వేడుకలకు అనుమతులు మంజూరు చేయండి

**పోలీసులకు తాడిమర్రి గ్రామ ప్రజల విన్నపం**


పోలీసులకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

తాడిమర్రి మార్చి 23 (ప్రభాతవార్త)

మార్చి 27వ తేదీ నుండి ఏప్రిల్ రెండవ తేదీ వరకు మండల కేంద్రంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించ నున్న శ్రీ లక్ష్మీతారమ చెన్నకేశవ స్వామి రథోత్సవ వేడుకలకు అనుమతి ఇవ్వాలని తాడిమర్రి గ్రామ ప్రజలు సోమవారం పోలీసులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రథోత్సవవేడుకల్లో భాగంగా రైతు సంబరాలు (బండలాగుడు పోటీలు) చెక్కభజన, పౌరాణిక నాటకం, వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. రథోత్సవ వేడుకలకు జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరు కానున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

# రంగనాథ స్వామి దేవాలయంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన

గుడిబండ మార్చి 23 ప్రభాతవార్త


నవగ్రహాలను ప్రతిష్టించిన దృశ్యం

మండల పరిధిలోని చిగుతుర్పి గ్రామంలో వెలసిన లక్ష్మీ రంగనాథ స్వామి దేవాలయంలో సోమవారం నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.నవగ్రహ ప్రతిష్ఠాపన భాగంగా కళశస్థాపన, హోమం,మహామంగళహారతి, తదితర ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. అనంతరంభక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విప్లవ జ్యోతి ఆరలేదు..

**భగత్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించిన నవీన్ మాదిగ, రాజేష్**

పరిగి మార్చి 23 (ప్రభాత వార్త )


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అజరామరులైన భగత్ సింగ్, శివరాం రాజ్‌గురు, సుఖదేవ్ థాపర్ల, 95వ వర్ధంతి సందర్భంగా పరిగి మండలం శాసనకోట గ్రామంలో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం దేశభక్తి స్ఫూర్తిని నింపుతూ భావోద్వేగ వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా నవీన్ మాదిగ, రాజేష్ మాదిగ, నాసిర్ తదితరులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ నివాళులు సమర్పించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు ప్రసంగిస్తూ, ఈ మహనీయుల త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు.నవీన్ మాదిగ మాట్లాడుతూ, భగత్ సింగ్ దేశభక్తి, ధైర్యం, త్యాగస్ఫూర్తికి ప్రతీక అని అన్నారు."జీవితం చిన్నదైనా దేశం కోసం చేసిన త్యాగం అమరత్వాన్ని అందిస్తుంది" అనే సందేశం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తుందని తెలిపారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి యువ వయస్సులోనే ప్రాణాలు అర్పించిన వీరు నేటి యువతకు మార్గదర్శకులని అన్నారు.అలాగే, ఈ మహనీయులకు తగిన గౌరవం ఇంకా పూర్తిగా లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా భగత్ సింగ్‌కు దేశ అత్యున్నత పురస్కారం అయిన భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని కూడా కోరారు.రాజేష్ మాదిగ మాట్లాడుతూ, భగత్ సింగ్ జీవిత చరిత్రను విద్యా పాఠ్యాంశాల్లో చేర్చాలని సూచించారు. విద్యార్థులు దేశ చరిత్ర, స్వాతంత్ర్య పోరాటం గురించి లోతైన అవగాహన పొందాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.చివరిగా, ఈ మహనీయుల ఆశయాలను కొనసాగించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, వారి త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా, ఆ మార్గంలో నడవడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిఖిల్, మహేష్, నవీన్ మూర్తి తదితర యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

